# భవ బంధాలు

రచన :
శ్రీమతి యం. స్వరాజ్యలక్ష్మి.

ఉద్యోగ ప్రయత్నాన్వేషణలో అలసిపోయిన చంద్రశేఖర్ చివరకు వ్యవసాయాభివృద్ధి పైనే తన చదువును సార్థకం చేయడానికే నిశ్చయించాడు. అందుకే తండ్రి కోరిక ప్రకారంగానే తనకే తెలియని తన తండ్రి జన్మస్థలమైన పల్లెగ్రామమునకు సంతోషంగా మకాం మార్చాడు. కాని ఆ ఊరు ఆయన చెప్పినట్లుగా పల్లెలా లేకపోగా అంతస్తుల వారీగా బంగళాలతో, జనరల్ స్టోరులతో, కళకళలాడుతున్నది. ఎక్కడ చూసినా రిక్షాలు, ఆటోలు, బస్సులు పోటీపడుతూ పరిగెడుతున్నాయి. పైగా పాశ్చాత్య నాగరికతా వ్యామోహంలో పడిపోయి కన్నుమిన్నుగానక ఒకవిధమైన అహంకారంతో, నిర్లక్ష్యంతో కూడిన ఎంతోమంది అమ్మాయిలతో కూడా నిండిపోయి రోడ్డులు మరీ రద్దీగా ఉన్నాయి. నడుస్తున్నకొలదీ ఇది తన తండ్రి చెప్పిన ఊరేనా అనీ, అసలీ ఊళ్లో వ్యవసాయం చేయడానికంటూ ఏమైనా స్థలం ఉంటుందా అని అనుమానం కలుగసాగింది. పరిసరాలన్నిటినీ పరిశీలిస్తూ ఊరు చివరకు చేరుకున్నాడతను. అక్కడ దూరం దూరంగా నాలుగైదు గుడిసెలున్నాయి. వాటికి వేరుగా ఇంకాస్త దూరంలో మరొక గుడిసె జాలిగొల్పే విధంగా ఉండడమే గాకుండా ఎక్కడినుండో ఒక చిన్నకుండలో నీళ్ళుపట్టుకొని వంగినడుస్తూ అక్కడికి చేరుకున్న ఒక బక్కచిక్కిన వృద్ధుడిని చూస్తే మరింత జాలి కలుగక మానదు. కుండ గుడిసెలో పెట్టి బయటి పక్క మంచంలో పరుండి ఏదో దీర్ఘాలోచన చేస్తూ అప్పుడప్పుడు కళ్లుమూస్తూ తెరుస్తూ నిట్టూర్పులు విడుస్తూండడం శేఖరానికి అమితమైన ఆశ్చర్యం, సానుభూతీ కలిగాయి. వేరుగా ఆ ముసలాయన దగ్గరకు చేరుకున్నాడు. అలసట విపరీతంగా చెమట బిందువులతో నిండి ఉంది ఆయన శరీరం.

"తాతగారూ...!"

కళ్ళు మూసుకున్న ఆ వృద్ధుడు మెల్ల మెల్లగా కళ్ళు తెరచాడు, ఎదురుగా కనిపించిన శేఖరాన్ని చూడగానే ఆయన మొహంలో ఏదో వింతకాంతి తళుక్కుమంది. అంతవరకు అతని కళ్లల్లో కనిపించిన నైరాశ్యత తొలగిపోయి, ఆతృత, ఆనందం, తాండవించసాగింది. అప్రయత్నంగా అతని కళ్లనుండి నీటి బిందువులు రాలసాగాయి. శేఖర్ కంగారు పడ్డాడు, తనను చూసీచూడగానే ఇంతగా మార్పుచెందిన ఆ ముసలిని చూసి ఆశ్చర్యపడుతూ—

"తాతగారూ! ఏమయ్యింది మీకు?" అంటూ మెల్లగా అడిగాడు.


"నాయనా కృష్ణా! అందరూ నన్నిలా విడిచి వెళ్ళిపోతే నేనెలా బ్రతుకుతా ననుకున్నార్రా—? ఈ ముసలి ప్రాణం మీద మీకింత నిర్దయ ఎందుకురా?" అంటూ దుఃఖపడుతూనే విపరీతంగా దగ్గసాగాడు.

ఏవో అనుభవాల బరువుతో కృంగిపోతూ హృదయంలో చెలరేగే బాధను వ్యక్తపరచలేక, దాచుకొని ఆవేదన పొందలేక సతమతమైపోతున్నట్లున్న అతని వైఖరికి శేఖర్ మనసు గిజగిజలాడింది. ఎలాగైనా అతని జీవిత చరిత్ర తెలుసుకుని చేతనయిన సహాయం చేయాలన్న పట్టుదలా, కుతూహలం ఆ యువక దయార్ద్ర హృదయాన్ని ఉద్రిక్తత నొందింపసాగాయి.

♦ ♦ ♦

దైవ చింతనా, వేదాంత శాస్త్ర బోధనలతో పాటు జూదం మొదలైన వ్యసనాలే కాక శాస్త్ర రసికత్వం కూడా తెలిసిన అనుభవజ్ఞుడు గోవిందాచార్యులు. ఆయన వదనంలో దైవవర్చస్సు తాండవించేది, ప్రతిరోజూ సిల్కుధోవతి కట్టుకుని విభూతి రేఖలు దిద్దుకొనే అతని పసిమిశరీరం, కండపుష్టం చూపరులను ఇట్టే

LPC



ఎల్. పి. సి. మోనోబ్లాకు రెండు స్టేజి డీప్‌వెల్

- జెట్ పంపులు -

రెండుస్టేజి పంపులు ఎక్కువగా అతిప్రెషర్‌లో సాదారణ జెట్ పంపుకన్నా నీళ్ళ నందించును.

ఎంత లోతైన బావినుంచి అయినా సరే మా మోనోబ్లాకు జెట్ పంపు సెట్టులు అతిసులువుగా మీకు నీళ్ళు అందించును.

$\frac{1}{2}$ H.P. నుంచి 5 H.P. వరకు దొరకును.

: వివరములకు :

Grams: "NAIDUBROS" Phone: Office: 22409 Works; 22757

THE EL-P-EM INDUSTRIALS

393, Mettupalayam Road (P.B. No. 1053) COIMBATORE-641002

ఆకర్షించేవి. ఇతరులకు తనపైగల భక్తిభావనలకు, గౌరవాభిమానాలకు విపరీతంగా సంతసించినా బయట ఒక విధంగా, ఇంట ఒక విధంగా ఉంటూ అహంకారంతో, అధికారంగా ప్రవర్తించే అతని ధోరణి ఏమాత్రం ఇచ్ఛగింపలేకపోయేది రాజేశ్వరమ్మ హృదయం అయినమా తన ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేని భర్తకి ఏవిధంగానూ, ఎందులోనూ మారు మాటాడక మిన్నకుండేదా సాధ్వి.

గోవిందాచారి గొప్ప ఆస్తిపరుడేం కాకపోయినా జీవితంలో ఎలాంటి అసంతృప్తులు అనుభవించలేదు. అతని ఆస్తి అంతా కలిపి యాభయివేలు ఖరీదుచేసే రెండు ఇండ్లు, ఐదెకరాల పొలం.


ముగ్గురు మగపిల్లలు, ఇద్దరాడపిల్లలు రాజేశ్వరమ్మకు గోవిందయ్య ప్రసాదించిన దాంపత్యజీవిత ఫలాలు.

ప్రపంచంలో రోజురోజుకీ ఎన్నో మార్పులు. అలాగే పిల్లలు పెరుగుతున్న కొలదీ గోవిందం మనసు యౌవనంలోకి తిరిగి ప్రవేశించసాగింది. దాని పర్యవసానం రాత్రిళ్ళు ఇంటిపట్టున ఉండేవాడు కాదు. మద్యపానంతో మత్తెక్కి నిద్రపోయే అతని కలవరింపుల ద్వారా తన భర్త వేశ్యాగృహాన్ని పావనం చేస్తున్నట్టుగా తెలుసుకుని నిశ్చేష్టురాలయ్యింది రాజేశ్వరి. ఆమె ఆడహృదయం అమితంగా గాయపడింది. తన భర్త శరీరంపై మరే ఆడపురుగు వాలినా సహించలేదు స్త్రీ. సరియైన దారిలోకి తీసుకురావాలనే ప్రయత్నంలో మరింత ఆవేదనకు లోనయ్యింది. అంతవరకూ రహస్యంగా సాగించిన వ్యవహారానికి బహిర్గతంగా ధైర్యంగానే పూనుకున్న గోవిందయ్య వైఖరికి రాజేశ్వరి నిస్సహాయురాలయ్యింది. రానురాను ఆమె ఒంటిపైగల కాస్తో కూస్తో బంగారం మాయం అవసాగింది. మరి కొన్నాళ్లకు ధనాపేక్షగల ఆ వేశ్యాస్త్రీ అతడిని తిరస్కరించడంతో గోవిందాచారి అభిమానం దెబ్బతిన్నది. అప్పుడు గానీ పెళ్ళికెదిగిన కూతుళ్లు అతని కనుచూపుకు అందలేక పోయారు. అంతవరకూ భార్య కన్నీళ్ళలోని అంతర్యాన్ని గ్రహించ లేకపోయాడు. హృదయంలో మానవత్వం ప్రవేశించింది పశ్చాత్తాపం కలిగింది. వెళ్ళి భార్యకు క్షమాపణలు చెప్పుకోవాలని ఆమెను ప్రసన్నురాలిని చేసుకోవాలని ఉబలాటపడ్డాడు. గబగబా పరిగెత్తినంత వేగంగా ఇల్లుచేరుకున్నాడు. అప్పుడు సమయం రాత్రి పదిగంటలు. పిల్లలంతా హాయిగా నిద్రపోతున్నారు. కాని రాజేశ్వరమ్మ కొన్ని రాత్రులనుండి మెలకువతోనే గడుపుతున్నది.

"రాజీ...!..."

ఆప్యాయత, అనురాగం తొణికించిన ఆ పిలుపుకు

శుభవార్త!
'ఎస్' బీడీల ఎగుమతి




కెనడా, స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా, అమెరికా మున్నగు అనేక దేశాలకు మెస్సర్సు ఎ. హబీబుర్ రహమాన్ అండ్ సన్సు, గుడియాత్తంవారు ఉత్పత్తి చేయు 'ఎస్' బీడీలు ఎగుమతి ఔతున్నాయి. అంతేకాదు, అనేక ఇంటర్నేషనల్ ఫైర్సులో వీటిని ప్రదర్శనమునకు పెట్టారు. జర్మనీ (లిప్‌జుగ్ ఫైర్) స్వీడన్, బెల్జియం. సింగపూర్ మున్నగు దేశాలలోనే కాక, అనేక ఆఫ్రికన్ దేశాలలోని ప్రదర్శనాలలోకూడా వీటిని ప్రవేశపెట్టారు. 'ఎస్' బీడీలకు వారు తయారుచేసిన 20 శాల్తీలు గల సిగరెట్ పెట్టెవంటి పాకెట్లో కొత్త రూపు, అందచందాలుకూడా ఏర్పడ్డాయి.

ఆద్యంతన భవిష్యత్తులో అమెరికా, యూరోపు ఖండాలలో నాగరిక ప్రజలలో సైతం అభిమానులను పెంచుకొని 'ఎస్' బీడి సుస్థిరమైన స్థానం ఆక్రమించగలదను నమ్మిక ఏర్పడ్డది. ప్రాచ్య ప్రాశ్చాత్య దేశాలలో లభించిన విశేష ప్రోత్సాహం దానిని దృఢపరుస్తున్నది.

రాజేశ్వరి పరవశమై వెనుదిరిగింది. అతని ముఖంలో ప్రస్ఫుటించిన పరివర్తన ఆమెను ఆనందాశ్చర్యాలలో ముంచివేసింది. కనులార్ద్రతతో చెమర్చాయి.

"యేమండీ ... !... " అందేకానీ అంతకంటే ఎక్కువగా మాట్లాడలేక పోయింది. గోవిందయ్య మంచంకు కొంచెం దూరంలో క్రింద ప్రక్కపరుచుకుందామె.

"రాజీ...! నన్ను క్షమిస్తావు కదూ?" ఆమె రెండు చెక్కిళ్ళనూ అరచేతులానించి అడిగాడు ప్రేమపూరిత కంఠంతో.

"అహం అంతమాటనకండి మీరు సాక్షాత్తు మీ క్షమ అను కోరాల్సినదానను నేను" ఎలాగో గొంతు పెగుల్చుకుని ఆ మాటలనగలిగింది. చాలాకాలంగా ఏవిధమైన అనురాగానికి నోచుకోని రాజేశ్వరి ఆ ప్రస్తుతం ఆనందంలో, అయోమయంలో కన్నీరు కార్చసాగింది.

"పిచ్చిరాజీ!..., ఏడుస్తున్నావా? ఇన్నిరోజులూ నీ కష్టసుఖాలే ఆలోచించక మూర్ఖంగా ప్రవర్తించాను. దేవుడిచ్చిన ఈ పుత్తడి బొమ్మను ఒడిలోనుండి పారవేసి మట్టి బొమ్మకై ప్రాకులాడాను. ఆవేశమైన పిచ్చివ్యామోహంలో పడి నీ మనసెంత బాధపెట్టానే అర్థమయింది రాజీ."

"వద్దండి_గతమంతా మర్చిపొండి. మీ మనసు మారి నన్ననుగ్రహించారు, నాకంతేచాలు. నాగురించి మీరేం బాధపడకండి..." రాజేశ్వరి హృదయం ఆనంద సాగరంలో మునిగి తేలుతున్నది.

"రాజీ! సుసీ, అనూల పెళ్ళిగురించి ఇంతవరకలాంటి ఆందోళనలు పెట్టుకోలేదు. రేపే వెళ్ళి మన సుశీలకి ఏదేనా సంబంధం స్థిరపరచుకునే వస్తాను. నువ్వేమీ మనసు కలత పెట్టుకోక హాయిగా నిద్రపో" అంటూ రాజేశ్వరి తలనిమురుతూ మంచంపై ఒరిగి కళ్ళు మూసుకున్నాడు గోవిందయ్య.

తన ప్రార్థనలు ఆలకించి కరుణించిన ఆ దూపరహితుడికి మనసులోనే కృతజ్ఞతలర్పించి ఆరాత్రి నిశ్చింతగా, సంతోషంగా నిద్రపోయింది రాజేశ్వరి.

♦ ♦ ♦

సంవత్సర కాలచక్రం నాలుగుసార్లు గిఱ్ఱున తిరిగింది. అద్దెకిచ్చి ఆదాయం గడిస్తున్న ఒక ఇల్లు అమ్మకానికి

నిలబెట్టి పెద్దకూతురయిన సుశీల పెళ్ళి జరిపించాడు. కాని ప్రస్తుతానికి పెళ్ళికి సిద్ధంగా ఉన్న అనసూయగురించి ఎలాగన్న ఆలోచన చేయసాగాడు. ఇంత కాలమూ అద్దెకిచ్చిన ఇల్లూ, పొలమూ జీవనాధారమై సాకినాయి, అందులో ఒకటి అమ్మి కృతఘ్నత చూపించాడు తను. ఆ కాస్త జీవనాధారం పొలం చేరకూడలేక, ఆశ్రయమిచ్చి కాపాడుతున్న మిగిలిన ఇంటినీ అమ్మటానికి మనస్కరించక సతమతమైపోసాగాడు. పరిస్థితులను అవగాహన చేసుకున్న పెద్దకొడుకు మోహన్, తండ్రి సహాయం ఏమాత్రం అర్థించక ఎప్పటికప్పుడు మెరిట్ స్కాలర్ షిప్‌లు సంపాదిస్తూ ఎం. ఏ. పూర్తిచేసి ఉద్యోగ ప్రయత్నంలో ఉన్నాడు. తను సంపాదించి తన తమ్ముళ్ళను బాగా చదివించా లనుకున్నాడు. స్కాలర్‌షిప్పుల దయవల్ల తానింత చదువు చదువగలిగాడు.

లేకపోతే వ్యసనాలకు ఉన్నది ఖర్చుపెట్టడమే గాని సంపాదించే మనసులేని తన తండ్రి చదివించేవాడేనా? కాని ఎలాంటి రికమండేషన్లు లేనిదే ఈ కాలం ఉద్యోగాలు దొరకడమే కష్టమౌతున్నది. అందుకే ఆర్థిక స్తోమతు అంతగాలేని తనలాంటి వాళ్ళు నిరుద్యోగ సమస్య నెదుర్కొనలేక పోతున్నారు.

స్వతహాగా తెలివిగలవాడే రెండవ కొడుకు కృష్ణ. తల్లిదండ్రులపై అమితమైన ప్రేమా గౌరవం కలవాడు కూడా కావడం చేత, పరిస్థితుల నర్థంచేసుకుని ఎస్సెస్సెల్సీ తోనే చదువుకు స్వస్తి చెప్పి ఏదేనా చిన్న గుమాస్తా ఉద్యోగం చేయాలని నిర్ణయించుకున్నాడు. అతడు చదువులో అంతగా పైకి రాలేడని గ్రహించిన మోహన్ తన స్నేహితుడి సహాయంతో ఒక ఆఫీసులో త్వరత్వరగా ప్రమోషన్‌లు దొరికే చిన్న ఉద్యోగం చూపించాడు. తండ్రి అందుకు సంతోషంగా అంగీకరించడంతో మోహన్‌కు తండ్రిపైగల గౌరవం తగ్గిపోయింది. అప్పటికి చిన్నవాడు రవి అతిచురుకైన వాడు కావడం చేత పద్నాలుగేళ్ళకే ఎస్సెస్సెల్సీకొచ్చాడు.

పిల్లల చదువుకై ఏమాత్రం శ్రద్ధచూపకపోగా స్కాలర్‌షిప్పుల ఆధారంతోనే చదువుతున్న కొడుకుని ఉద్యోగం చేస్తానంటే సంతోషంగా ఒప్పుకుంటాడూ? అవును వాడిచ్చిన డబ్బు తాగడానికైనా పనికొస్తుందిగా ఎందుకు వారిస్తాడు? హుం వాడి భవిష్యత్తు సుఖంగా ఉండాలని గానీ ఉండేదుంటే ఎందుకురా కృష్ణా ఎలాగూ నా స్వంత డబ్బుతో మిమ్మల్ని చదివించడం లేదు, మీకు సాధ్యమైనంతవరకూ చదువుకొని వృద్ధిలోనికి రమ్మని అనకూడదూ? పైగా సుశీపెళ్ళయి మూడేళ్ళు కావస్తున్నది. అనసూయికి పెళ్ళివయసు దాటిపోతున్నది, త్వరపడాలన్న ఆలోచనేమైనా ఉందా...

అతడి ఆలోచనలకంతరాయం కలిగిస్తూ,

"ఏమిట్రా మోహన్! ఏమిటో దీర్ఘాలోచనలు చేస్తున్నావు?" అన్న గోవిందయ్య కంఠం విని ఉలిక్కిపడి కుర్చీపై కూర్చున్న మోహన్ లేచి నిలబడ్డాడు. గోవిందయ్య మాత్రం దర్జాగా ఆ కుర్చీలో కూలబడి చిన్నదగ్గు దగ్గాడు. మోహన్ ఒళ్ళు మండింది. బయట ధర్మవేదాంతాలూ చట్టుబండలూ ఉపన్యసిస్తూ ఇంట్లో మాత్రం అందరినీ గజగజలాడిస్తాడు. ఎందుకో ఎన్నడూ రానిది ఈరోజు తనగదికి ప్రత్యేకంగా విచ్చేసారు,

"ఏమిటోయ్ ఈ వేళ నీ ఆలోచనలింకా తెగడం లేదు. బహుశ అనూకు ఏవేనా సంబంధాలు చూస్తున్నా

కె. పి. జి. వారి అపూర్వ కానుక

K.P.G. BANIANS NO 289052 TRADE MARK K.P.G. KNITTING CO.

* రాజు ఇజిప్షిన్
* టిప్‌టాప్ ఫైన్.
* గోరా ఇజిప్షిన్
* చిల్డ్రిన్
* గోల్డన్ డాలర్
* కె. పి. జి. ఇంటర్‌లాక్

మరియు ఇతర రకాలకు ప్రసిద్ధి చెందిన పేరు

"కె. పి. జి."

: తయారించువారు :

K. P. G. Knitting Co.

KHADERPET : : TIRUPUR-638 601

కేంటి ?” చిరునవ్వుతో అడిగాడు గోవిందయ్య. అంత వరకూ గోడకు ఒరిగి తలవంచుకుని నిలబడిఉన్న మోహన్ చివ్వున తలెత్తిచూశాడు. ఎప్పుడూ ఎదురు మాట్లాడని అతన్ని ఓపిక సన్నగిల్లింది.

“అది నా కూతురే అయితే బాధ్యత మర్చిపోకుండా ప్రవర్తించేవాణ్ణే” గోవిందయ్య కళ్ళెఱ్ఱబడ్డాయి. కనుబొమలు ముడిపడ్డాయి. తనసుద్దేశించే వాడా మాట అనగలిగాడని తెలుసుకున్నాడు.

“హుఁ! ఇంతగా ఎదిగావన్నమాట...”

“ఏం ? సంబంధాలు చూడటానికి ఎదిగానుగా ?” హేళన.

“అయితే అన్నయ్యలు పెళ్లిచేయకూడదని గానీ ఎక్కడేనా ఉంద్రటా...?” “ఆ మాట ఎలా అనగలుగుతున్నారు నాన్నా! నేనిప్పుడు సంపాదిస్తూంటే నువ్వామాట అనకముందే ఎలాగో చెల్లి ప్రయత్నాలు చేసేవాణ్ణి...” ఇంకా ఏదో అనబోతుండాగానే,

“అయితే నన్నెలా చెయ్యమంటున్నావు పెళ్లి ? చెట్టంత కొడుకులుండి కూడా ఏమాత్రం సంపాదించక పోతే ఎంతకని సంసారం చేయాలి ? అంటూ కోపంతో లేచి నిలబడ్డాడు.

అతడి వైఖరికి ఏహ్యభావం కలిగినా కించిత్ కోపంతోనే తనూ మాట్లాడాడు మోహన్.

“ఏఁ ? చెట్టంత కొడుకులని ఏవిధంగా నీరుపోసి పెంచారు ? అందరికీ న్యాయాన్యాయాలూ, ధర్మపర మార్గాలూ బోధించే మీకు నయాపైసకూడా కొడుకుల చదువుకై ఖర్చుపెట్టకుండా కూతురి పెళ్ళికి సంపాదించడం లేదని అలా మాట్లాడడం న్యాయంగానే అన్పిస్తోందా ? అయినా తాత సంపాదించిన ఆస్తిని ఖర్చుపెట్టడం తప్పించి నీచేతులమీదుగా ఏం సంపాదించావేం ?”

కొడుకు మాటలకు గోవిందయ్య ఆత్మాభిమానం దెబ్బతిన్నది. ఆవేశంలో ఊగిపోయాడు.

“నన్నిలా ఎదిరించి మాట్లాడతావని కలలో కూడా ఊహించలేదురా నువ్వొక్కడివే నాకు పుట్టలేదనుకుంటాను. ఛీ!...” అంటూ గది బయటకు అడుగు పెట్టబోతున్న గోవిందయ్యను-

“నాన్నా! ఒక్కమాట...” అన్న మాటకు వెనుదిరిగాడు.

“పుట్టలేదనుకున్న నేను రోజూ మీ కళ్ళబడుతూంటే సహించడం మీకు కష్టమే కావచ్చు, అందుకే ఎలాగైనా పట్నంవెళ్ళాలని నిశ్చయించుకున్నాను. మీరు సంతోషంగా సాగనంపితే మాకే తృప్తి మిగులుతుంది” దృఢనిశ్చయంతో, గంభీరంగా అంటున్న కొడుకు మాటలకు అవాక్కయిపోయి మరేం మాట్లాడక





మేము అతినూతనమైన యంత్రసాధనములను అమర్చి అతి సరసమగు, ఆకర్షణీయముగా, నేత్రానందకరమైన, జంకాళాలు మరియు బెడ్‌షీట్లను తయారుచేస్తున్నాము. మహాశయులు మాకు చేయూతనిచ్చి అత్యధికముగా ఆర్డరు ఇవ్వవలెనని కోరుచున్నాము. మీ ఆర్డరును వెంటనే గమనించి సప్లై చేయుము.

(ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే)

**Sivakumar Industrials**

**BHAVANI-638301.**

**P. B. No. 38. Tel.: "JAMAKALAM"**

**Phone No. 265**

కోపంతోనే చరచరా బయటకు వచ్చాడు. మరి కాసేపటికి—

"ఏమిట్రా మోహన్!, ఇదేమైనా న్యాయంగా ఉందా నాయనా" అంటూ వచ్చిన రాజేశ్వరమ్మకు ఎలాంటి సమాధానం ఇవ్వలేదు మోహన్.

"అన్నయ్యా!..."

చిట్టిచెల్లెలి కళ్ళల్లో నీరు చూడలేకపోయాడు మోహన్ ఆమె తలపై చేయివేసి,

"అనూ...! నీ పెళ్ళి చేయలేకపోయినందుకు నాపై కోపగించకమ్మా ఇప్పుడు నేను వెళ్ళేది ఉద్యోగం చూసుకోవడానికే మళ్ళీ వస్తాలే.

"అమ్మా! ఏడుస్తావెందుకమ్మా? న్యాయాన్యాయాలు నాన్నకు తెలియవా? వెళ్ళండమ్మా నన్ను కాస్త విశ్రాంతి తీసుకోనీ..." అంటూ వారిని బయటకు పంపించి కుర్చీపై ఒరిగి కళ్ళుమూసుకున్నాడు.

ఆ రాత్రి,—

"అన్నయ్యా!..." దీనంగా వినిపించింది స్వరం. సూట్‌కేస్‌లో సర్దుకుంటున్న మోహన్ వెనక్కి తిరిగి ఆశ్చర్యపోయాడు. రవి తన చిట్టితమ్ముడు వాడి కళ్ళల్లో నీరు.

"రవీ...! ఏమిట్రా?" తమ్ముడిని ప్రేమగా దగ్గరకు తీసుకున్నాడు. రవి ఇంకా ఏడుస్తున్నాడు.

"రవీ...! ఏమిట్రా ఇది ఏంటీకన్నీళ్ళు??" బుజ్జగిస్తూ అడిగాడు మోహన్. కృష్ణకంటే కూడా రవి అంటే అమితమైన ప్రేమ అతనికి.

"అన్నయ్యా...! నేనూ నీతో పాటే వస్తాను. నాన్న సంగతి నాకు తెలుసు నన్ను చదివించలేడు. చిన్నన్నయ్యా కంత స్తోమతు లేదు. నీఋణం ఎప్పటికయినా తీరుస్తాను నన్ను చదివించన్నయ్యా...! నన్ను తీసికెళ్ళవూ...?" అంటూ చేతులు పట్టుకుని అడుగుతున్న రవి దీనవదనం చూడలేకపోయాడు. వాడు అడిగిన ఏ వస్తువూ తను కాదనలేదు, కాదనలేడు.

"అలాగేరా...గుడ్డలు సర్దుకో..."

రవి కళ్ళల్లో సంతోష రేఖలు కదులాడాయి.

♦ ♦ ♦


కష్టమవుతుందేమోనని అనుకున్న మోహన్‌కి తన స్నేహితుని ఇంటిలో ఆదరణ లభించి అతని సహాయం




చిత్రా వారి అపూర్వ సృష్టి!!
మీ...నీటికొరతను తీర్చుటకు

# కిసాని

## జెట్ పంపులు





ఎంత లోతైన బావి నుంచైనా నీళ్ళను అతి సులువుగా సప్లై చేయును.

★

మీ వ్యవసాయాభివృద్ధికి

కిసాని



- మోటారులు
- పంపులు
- ఫ్రాక్షన్ హెచ్.పి. మోటారులు

అత్యుత్తమమైనది.

——: తయారించువారు :——

Grams: "KISANI" Phone: 33159

# CHITRA AGENCIES

37, Souripalayam Road
COIMBATORE - 641 028.

తోనే లెక్చరర్ ఉద్యోగం త్వరగానే సంపాదించుకున్నాడు. తమ్ముడిని మెడిసిన్ చదివించాలని నిశ్చయించుకున్నాడు.

♦ ♦ ♦

పెద్దకుమారుడు ఇంటిబాధ్యతను పూర్తిగా వదిలివెళ్ళడమే గాకుండా తన అనుమతి కూడా కోరక రవిని కూడా వెంట తీసుకెళ్ళాడు. ఏమి అండ చూసుకునో ఆ అహంకారం వాడి పెళ్ళి ఏ పెద్దమనిషి చేస్తాడో చూడకపోతానా అని తలచుకోని రోజులేదు గోవిందయ్య.

ఒకరోజు–

అలాగే ఆలోచిస్తూ వీధివరండాలో వాలుకుర్చీపై కూర్చుని ఉన్న గోవిందయ్య,

"పోస్ట్!" అన్నపిలుపుకు ఉలిక్కిపడ్డాడు.

ఒక కవరు అందించి, రెండు వందనోట్లుకూడా జాగ్రత్తగా గోవిందయ్య చేతిలో పెట్టి సంతకం చేయించుకుని తనదారిన తాను వెళ్ళిపోయాడు పోస్టుమేన్. అయోమయంగా నిలబడిపోయిన గోవిందయ్యను–

"ఎక్కడినుండండీ ఉత్తరం వస్తే?" అని ప్రశ్నించింది రాజేశ్వరమ్మ, ఆతృతగా విప్పిచదివాడు.

"పూజ్యనాన్నగారికి–

నమస్కారములు.

రవి క్షేమంగానే ఉన్నాడు. వాడిని మెడిసిన్‌లో చేర్పించాను. నాకు ఇచ్చటికి వచ్చిన వారం రోజులలోగానే లెక్చరర్ ఉద్యోగం దొరికింది.


నీవు పుట్టలేదనే అనుకుంటానని మీరన్నా నాకు పెళ్ళికాదగిన చెల్లి కళ్ళల్లో కదులాడుతూనే ఉంది, దాని పేర నెలనెలా రు. 200 లు పంపదలచుకున్నాను.

అన్నట్టు మరొక విషయం. ఇది మీకు కోపం కల్గించేదీ అయినా నా మనసుకు తోచిన విధంగా చేశాను.

"కథాంజలి" 40-వ జన్మదిన సంచికకు మా హృదయపూర్వకమైన అభినందనలు


లక్ష్మీవారి
పిండి రుబ్బే యంత్రములు

ఇంటిపనికి, హోటల్స్, కేంటీన్‌లకు, అత్యవసరమైనది.



* చక్కని పరుగు
* విద్యుచ్ఛక్తి తక్కువ
* దీర్ఘకాలమన్నిక

ఇవే వీటి విశేషాంశాలు.



వ్యాపార వివరములకు వ్రాయండి.

: తయారుచేయువారు :

SRI LAKSHMI INDUSTRIES

25, DEVANGA HIGHSCHOOL ROAD :: COIMBATORE-641 002.

ఎవరి సహాయం అర్థించక నా పెళ్ళి నేనే చేసుకున్నాను. నా భార్య అనుకూలవతి, సుగుణ సౌందర్యరాశి. మీ ఆశీర్వాదాలు నేనెప్పుడూ ఆహ్వానిస్తాను. అమ్మకు నమస్సులు, చెల్లికి ఆశీస్సులు.

ఇట్లు
"మోహన్."

ఈ ఉత్తరానికి ఒకందుకు సంతోషించినా మరొకందుకు కోపంతో వణికిపోయాడు గోవిందయ్య. రాజేశ్వరమ్మ నిశ్చేష్టురాలయింది.


కుమారుని పట్టువల తెలిసిన గోవిందయ్య కోపం ప్రదర్శిస్తే నెలనెలా పంపించే కనీసద్రవ్యం కూడా అందకుండా పోతుందేమోనని మనసు నణగ్రొక్కుకుంటూ మనోబాధ నుండి రక్షించుకోవడానికి మళ్లీ మద్యపాన శరణం కోరాడు. జూదం మొదలుపెట్టాడు. మోహన్ నెలనెలా పంపించే డబ్బు ఈవిధంగా వినియోగపరచసాగాడు. రాజేశ్వరమ్మ మనోస్థితి యధాప్రకారంగా మారిపోయింది.

యౌవనం ప్రారంభమయిన ప్రతి ఆడహృదయం ఉద్రేకపడుతుంది. మంచి, చెడు అన్న విషయాలను పట్టించుకోక విచక్షణా జ్ఞానం కోల్పోతుంది పరిపూర్ణ పరిపక్వం అయీకాని ఆ వయసు.

అనసూయ అంతరంగం రోజురోజుకీ ఏవో ఆలోచనల్లోకి జారుకోవడం గమనించింది రాజేశ్వరమ్మ. వయసు పెరిగిన కొలది కోరికలు పెరుగుతాయని తెలుసామెకు. అందుకే తలానోరూ బాదుకునీ, ఏడ్చి సానునయంగా చెప్పి ఎలాగయితేనేం ప్రసన్నుడిని చేసుకుంది గోవిందయ్యను, కాని ఆ ప్రస్తుత పరిస్థితిని బట్టి పొలం కూడా పరుల పాత్తు కావలసి వచ్చింది. పైగా వడ్డీపై కాస్త డబ్బు కూడా అప్పుడు తెచ్చి చిన్నకూతురి వివాహం కూడా అయిందనిపించి బాధ్యత వదిలించుకున్నాడు. పెళ్లికొచ్చిన కొడుకులు తిరిగి వెళ్ళిపోయాడు. రవి మరల రావడానికి వీలుపడదంటూ ప్రభుత్వం తనకు మెడిసిన్‌లో గోల్డ్ మెడల్ ఇచ్చి ఫారిన్ పంపుతున్నారనీ తెల్పి వెళ్ళిపోయాడు.

♦ ♦ ♦

"వాడి అడ్రసు కూడా నాకు తెలియపర్చలేదు" అంటూ ఊపిరి పీల్చుకోవడానికి కాసేపాగాడు.




"మరి మీ రెండవకొడుకు కృష్ణ ఏమైపోయాడు? అతనికి మీరంటే చాలా ప్రేమ అని కూడా చెప్పారు?" ప్రశ్నార్థకంగా అడిగాడు చంద్రశేఖర్.

గోవిందయ్య కళ్ళనుండి నీళ్ళు బొటబొటా రాలాయి.

"అవును వాడిది నిశ్చలప్రేమ అని నాకిప్పటికీ నమ్మకమే. వాడికొచ్చిన కట్నంతోనే వాడి పెళ్ళి చేశాను. కోడలుపిల్ల అందమైనది. కాని నా దురదృష్టం నా చేతులమీదుగా పెళ్ళిజరగాలని వాడిష్టంతో ఒప్పుకున్నాడు. దానికి ఫలితంగా పరమ గయ్యాళి భార్యతో వేగలేకపోతున్నాడు. దానికారణంగానే ఇరవయ్యేళ్ళకు పైగానే వాణ్ణి చూడలేకపోయాను. నెలనెలా వాడికొచ్చే జీతంలో చాలావరకు మాకే పంపించేవాడు. అది సహించకపోగా ఒకసారి చూద్దామని వెళ్ళిన నన్ను వాడులేనప్పుడు 'నీ కొడుక్కు ఏం ఆస్తి సంపాదించి పెట్టావని తీరగా తినడాని కొచ్చావని' అవమానించి పంపించింది. ఆ తర్వాత కృష్ణకూడా మొహం చూపించ

లేదు..." ఆయాసంతో శ్వాసపీల్చుకోసాగాడు.

"కాసేపు విశ్రాంతి తీసుకోండి తర్వాత చెబుదురు గాని..."

"లేదు బాబూ నన్ను చెప్పనీ నా బాధను ఇంకొకరికి చెప్పుకుంటేనైనా ఆత్మశాంతిస్తుంది. వాడు మోహన్ తనిచ్చిన డబ్బంతా తాగుడుకి తగులబెట్టి ఆస్తంతా ఏ మాత్రం మిగిల్చ లేదని అంతా అమ్ముకున్నాడని నానా మాటలని మొహంచూపించనని వెళ్ళిపోయాడు. ముగ్గురు కొడుకులుండి కూడా నన్ను ఓకారిని చేశారు. నాకు సేవ చేయలేక, దాని అనారోగ్యానికి ఏ విధంగా వైద్యం చేయలేకపోయిన నాతో కాపురం చేయలేక నా రాణీ... కూడా... నిర్దాక్షిణ్యంగా వెళ్ళిపోయింది బాబూ..."

చేతులతో మొహం కప్పుకుని మాట్లాడలేక పోయాడు గోవిందయ్య. శేఖర్ తలవంచుకున్నాడు. అతని మనసు అతి తీవ్రంగా ఆలోచించసాగింది. ఆరోజు అమ్మ-"మీరా దిక్కులేని ఇంటికి వెళ్ళారో నేను చచ్చినంత ఒట్టు!" అంటూ నాన్నపై విరుచుకుపడేదం, గుర్తుంది. అప్పుడు నాన్నపడిన మానసిక క్షోభ తన కిప్పటికీ తెలుసు.

ఈ ఊరికి వచ్చిన తర్వాత తనను చూసీ చూడగానే, "బాబూ కృష్ణా" అని నాన్న పేరునే పలికిన ఈ తాత గారి పిలుపు ఏవో ఆశను కలిగించసాగాయి శేఖర్‌లో నిశ్చయంగా ఈయినే మా తాతయ్య సందేహం లేదు.

"అప్పణ్ణించి ఉన్న ఇల్లు అమ్మేసి అప్పులు తీర్చాను కొంతకాలం మానాభిమానాలు వదిలేసి అల్లుళ్ళ సహాయం కూడా అర్థించాను. ప్రస్తుతం ఏదో సగం కడుపు తింటూ ఈ ముసలిప్రాణాన్ని ఈడ్చుకు వస్తున్నాను. ఏక్షణాన ఈ పండు రాలిపోతుందో, ఎప్పుడు ఈ దేహం నిర్జీవమై పోతుందో తెలీదు. నిన్ను చూస్తుంటే మా కృష్ణుడిని చూసిన అనుభూతి కల్గుతోంది. అందుకే అడగగానే




Trade Mark Regd No. 306682

మా వద్ద...

♦ ఫైన్ జెట్టి. ♦ పోలింగ్ అయిలెట్.

♦ ఇంటర్ లాక్ ♦ ఫేన్సీరకాలు

రీసైజు, అన్నివిధములైన

బనియన్లు, అన్నిరకాలలోనూ

దొరకును.

★

ఆర్డర్లను వెంటనే గమనించి

పంపబడును.

: తయారించువారు :

TURKEY KNITTINGS

(Hosiery Manufacturers)

D-94 (1) LAKSHMI NAGAR :: TIRUPUR-638 602

—GOLDEN




మేము...

లోకు జంకాళాలు, మడత జంకాళాలు, ఈజీఛేర్ గుడ్డలు, టవల్స్ వీటన్నిటినీ తయారిస్తున్నాము.

మా కంపెనీకి ప్రతినిధిగా నుండగోరే వారు ఈ దిగువ విలాసమునకు వ్రాయ గోరుచున్నాము.

: వివరములకు :

ESTD: 1938 PHONE: 264

**The Ganesh Industrials**

**BHAVANI - 628 301.**

నా జీవితమంతా ఏకరువు పెట్టాను ఎవరు బాబూ నువ్వు?"

తన చెంతనే కూర్చుని ఉన్న శేఖర్ తలనిమురుతూ అడిగాడు గోవిందయ్య. అంతకుముందే కథ అర్థంచేసుకున్న శేఖర్ మనసు ఆర్ద్రమై దుఃఖానంద బాష్పాలు రాల్చసాగాడు.

"బాబూ!" ప్రశ్నార్థకంగా ఆశ్చర్యాన్ని వెలిబుచ్చాడు గోవిందయ్య.

"తాతయ్యా!... నువ్వన్నది నిజమే తాతయ్యా! నేను నీ మనవణ్ణే."

"బాబూ...నువ్వు?!" ఆ వృద్ధుడి కళ్ళల్లో ఆనందధారలు వర్షించాయి.

"అవును తాతయ్యా! నేను మీ కృష్ణ కొడుకునే, నాన్న మిమ్మల్ని తలచుకోని రోజు లేదు. ఎప్పుడూ బాధపడుతూ కూర్చుంటాడు. ఇప్పుడిప్పుడే లోకజ్ఞాన దశలోకి అడుగుపెడ్తున్న నేను నాన్న మనసునర్థంచేసుకుని ఈ ఊరొచ్చాను. మీ చరిత్ర తెలుసుకోవాలన్న కుతూహలంతోనే మా తాతయ్యను చూడాలన్న అభిలాష కూడా నెరవేరింది. పదండి తాతయ్యా–మీరిక్కడ ఒక్కక్షణం కూడా ఉండనవసరం లేదు, అమ్మకు నేను చెప్పుకుంటాను మీరు బయల్దేరండి" అంటూ ఆవేశంగా చెయ్యి పట్టుకున్న మనవణ్ణి చూసి ప్రేమగా మురిసిపోయాడు తాతయ్య.

"తాతయ్యా! రిక్షావచ్చేసింది. వెళ్దాంలేవండి" అంటూ ఆదరాబాదరాగా గుడిసెలోకి పరిగెత్తుకొచ్చిన చంద్రశేఖర్ నిర్ఘాంతపోయాడు.

కొన్ని క్షణాల క్రితం తన వీపు నిమురుతూ.

"బాబూ చంద్రం! ఏకాకిగా మిగిలిపోయాననుకున్న నా జీవితంలో వెలుగును ప్రసాదించావయ్యా, ఇంతకంటే నేను వేరే కోరేదేముంది? నీకు పెళ్ళయి ఒకవేళ కొడుకు పుడితే "గోవింద్!" అని పిలుస్తావు కదూ?" అన్న తాతయ్య మాటలు చెవుల్లో గింగురుమనసాగాయి.

"తాతయ్యా! నీ జీవితం నా చేతుల్లోనే అంతం చేసుకున్నావా? నీకేం కష్టం రానీయకుండా పసిపాపలా కాపాడుకుంటానని అనుకోవడంతోనే నా ఋణం తీరిపోయిందా" అంటూ కన్నీళ్ళతో విలపించాడు శేఖర్.

గోవిందయ్య వదనం ప్రశాంతమైన నిదురలో నున్నట్లు నిర్మలంగా ఉంది గుడి పావురు మంది.

